శ్రీకృష్ణాష్టమి వేడుకలకు తుడా చైర్మెన్ మోహిత్ రెడ్డికి ఆహ్వానం

----- గోడ పత్రిక ఆవిష్కరణ -----

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలోని అరిగిలవారి పల్లిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గ్రామ ప్రజలు, నిర్వహకులు ఆహ్వానం పలికారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించి గోడ పత్రికను ఆదివారం తుమ్మలగుంట నివాసం వద్ద మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 13 రోజుల పాటు గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏటా అత్యంత వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. యాదవుల నిలయమైన అరిగిల వారి పల్లిలో ఆఖరి రోజు శ్రీ కృష్ణ పటం ఊరేగింపుతో వేడుకలు ముగియనున్నాయి. ఈ వేడుకల్లో ప్రజలు ఐకమత్యంగా మెలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల నిర్వహకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

-డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ... ఇందిరాగాంధీ మరణానంతరం 40ఏళ్ల వయసులోనే రాజీవ్ గాంధీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. తరువాత రాజీవ్ గాంధీ సారథ్యంలో జరిగిన లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 401 స్థానాలను సాధించిందన్నారు. దేశ ప్రధానిగా పలు సంస్కరణను చేపట్టి ఐటీ, టెలికాం రంగాలకు పునాది వేసిన ఘనత ఆయనదేనన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఆ దిశగా రాజ్యాంగ సవరణ చేసి ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారన్నారు. తద్వారా యువత రాజకీయాల్లోకి రావడానికి బాట వేశారని బత్తెయ్యనాయుడు తెలిపారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణలు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జానీ భాషా, విజయశేఖర్, వెంకటముని, వీరరాఘవరెడ్డి, గోపి, నాగూరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణం దేవుడిచ్చిన వరం : అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సేవా గుణం దేవుడు ఇచ్చిన వరమని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు ఆదివారం ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంజూరు తారక శ్రీనివాసులు హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో కుటుంబ, బంధుత్వ, బాంధవ్యాలు నశించిపోతున్నాయన్నారు. ఎవరికి వారు స్వార్థపూరితంగా యాంత్రిక జీవనంలో కొట్టుకుపోతున్న తరుణంలో కొందరు సమాజం కోసం బతకడం అభినందనీయమన్నారు. తాను బతుకుతూ తనతో పాటు మరో నలుగురు బతకాలన్న ఆలోచనతో ముందుకు వచ్చి పదిమందికి సహాయం చేస్తున్న వారిని అభినందించాలన్నారు. వారికి ఇది భగవంతుడు ఇచ్చిన వరమన్నారు. అలాంటి వారి స్ఫూర్తితో పదిమందికి సహాయం చేసేందుకు వ్యక్తిగతంగా ఎవరికి వారు ముందుకు రావాలన్నారు. శ్రీకాళహస్తిలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ 141 నెలలుగా ప్రత్యేక ప్రతిబావంతులకు నిత్యావసర సరుకులు అందివ్వడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మునీర్ భాషా, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాది రాజేశ్వరరావు, కంతా ఉదయ్ కుమార్, కోళ్ల హరి నాయుడు, పుణ్యం ఢిల్లీ కుమార్, బాబా ఫరీద్, గాంధీ, గిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదలకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే పేదలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుదని ఆ పార్టీ నేతలు చెప్పారు. శ్రీకాళహస్తి మండలం రెడ్డిపల్లె పంచాయతీలో ఆదివారం టీడీపీ మినీ మేనిఫెస్టో పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉన్నా ప్రతి బిడ్డకు రూ.15వేలు చదువుకి ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తా మన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్యనాయుడు, మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, టీడీపీ నేతలు జగన్నాథం నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు రత్నాకరం సుభాషిణి, యూనిట్ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం నాయుడు, వినోద్, అనిత, శ్రీ లక్ష్మి, విజయలక్ష్మి, దొరై రాజ్ రెడ్డి, సతీష్, సుదర్శన్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



విశాలాంధ్ర - తిరుపతి సిటీ: స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఆదివారం స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌదపేరు చిట్టిబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర నేత నన్నేఖాన్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన పాలనలో దేశంలోని నిరుపేదల పాలిట ఆపద్బాంధవుడుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేశారు. గాంధీ వారసత్వాన్ని పుచ్చుకుని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడికి ఇవే మా నివాళులు అంటూ నినదించారు. భారత దేశాన్ని అనేక రంగాల్లో విజ్ఞాన పరంగా, సాంకేతిక పరంగా అభివృద్ధి చేసిన మన ప్రియతమ నేత భారత రత్న , మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ అన్నారు.

మాతమ్మకు సారె సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలం గణేశ్వరపురం బాటకాడ ఇండ్లు మాతమ్మ తిరుణాల్లో భాగంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ చిత్తూరు మెంటరీజిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి భక్తుల నడుమ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పించారు మాతమ్మ తిరునాళ్ళోభాగంగా ఆలయం చేరుకున్న ఆమెకు గ్రామస్తులు మేళా తాళాలు నడుమ మంగళవాయిద్యాల తో స్వాగతం పలికారు.అనంతరం ఆలయం చేరుకుని అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సాదర స్వాగతం పలికి. అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, ప్రధాన కార్యదర్శి రావిళ్ళ గిరినాయుడు, తెలుగుదేశం నాయకులు మురళి నాయుడు,కోరా హరిప్రసాద్,బొల్లి పల్లి వసంతనాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్,ఆరి లీలా మోహన్, కొట్టే గిరిధర్ రెడ్డి,పెరుగు గోపినాథ్ రెడ్డి, సాయిప్రసాద్ రెడ్డి,చెరుకూరి రవి, కొల్లం గుంట మునిరామిరెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఏనుగు మృతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ నల్లగుట్లపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి సమీపంలోని అయ్యప్ప నాయుడు అనే రైతు పొలంలో గల విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి విద్యుత్ ఘాతం కలగడంతో శనివారం రాత్రి ఓ ఏనుగు మృతి చెందిన సంఘటన జరిగింది. వివరాలు మేరకు నెల్లిపట్లకు సమీపంలో గతమైన అటవీ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయ కులాల వద్దకు తరచూ ఏనుగులు గుంపు సంచరించడం పంటలపై దాడి దాడి చేయడము జరుగుతున్నది. శనివారం రాత్రి ఏనుగులు గుంపు శనివారం రాత్రి సంచరిస్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ ఘాతంతో ఓ ఏనుగు అక్కడికక్కడే మృతి చెందింది. సంబందించిన అధికారులు శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించి ఏనుగుకు పోస్టార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. ఇకనైనా అధికారులు స్పందించి ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలని రైతులు, చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

అప్రకటిత కరెంట్ కోతలు

పల్లెవాసులకు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో ప్రతిరోజూ అప్రకటిత కరెంట్ కోతలతో పల్లెవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు.విద్యుత్ అంతరాయ సమస్యలపై సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వల రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. అప్రకటిత కరెంట్ కోతలు సరికాదని అభిప్రాయ పడ్డారు.పల్లెల్లో విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదా.ఒకేసార్ ఆరు, గంటలు కరెంట్ కట్ చేస్తే పల్లెవాసులు ఎలా బ్రతకాలి.సంబంధిత అధికారులు ఆలోచించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. కరెంట్ కోతలపై విద్యుత్ అధికారులను ప్రశ్నించినా సరైన సమా ధానం, సమస్యకు పరిష్కారం లేకపోవడం భాధాకరంగా పేర్కోన్నారు. పగలంతా కష్టపడి పని చేసే, కష్టజీవుల కష్టాలు అంతా ఇంతా కాదు, ఇంటికి వచ్చి ఆకలితో ఉన్న పిల్లా పాపాలకు అన్నం వండి పెట్టాలనుకే తల్లిదండ్రుల కష్టాలు అంతా ఇంతా కాదు ,ఆ చిమ్మ చీకటిలో వండేలోపు పిల్లలు ఆకలితోనే నిద్రలోకి జారుకుం టున్నారు.కష్ట జీవుల రాత్రి పూట నిద్రపోతే ఓట్టు ఒకపక్క మందు తున్న ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా మరో వైపు గంటలకొద్దీ వేళాపాలా లేకుండా కరెంట్ కోతలు

విధిస్తుడ దంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా, చిన్నపి ల్లల, అవ్వ తాతలు పరిస్థితి వర్ణనాతీతం, పల్లెలో పేద ప్రజల పరిస్థితి మరి దారుణం,చిరు వ్యాపారులకు కు ఇబ్బందిగా మారు తుంది. అయితే విద్యుత్ సరఫరా అంతరాయంపై ఫారెస్ట్ లో చెట్లు అడ్డం వస్తున్నాయనే కారణాలు చెపుతున్న విద్యుత్ అధికారుల సమస్యలకు కూడాఫారెస్ట్ అధికా రులు సహకరించి విద్యుత్ సరఫరా మెరుగుపర చాలని ఖ్షిప్తి చేశారు.ఇకనైనా విద్యుత్ అధికారులు ఈ సమస్య దృష్టి సారించి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

తిరుపతిలో కొత్త ఎమ్ఐ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో నూతన ఎంఐ షో రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఎంఐ స్టోర్‌తో షవోమీ ఇండియా తన ఆఫ్‌లైన్ ఉనికిని బలోపేతం చేసుకుందన్నారు. కొత్త స్టోర్‌లతో, షవోమీ వ్యక్తిగతీకరించిన అనుభవాన్ని పునర్నిర్వచించేందుకు, దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాలలో కస్టమర్ టచ్ పాయింట్‌లను విస్తరించేందుకు సిద్ధంగా ఉంది.దేశంలో అత్యంత ప్రియమైన మరియు విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్, ఏఐఓటీ బ్రాండ్ షవోమీ ఇండియా, పండుగ సీజన్‌కు ముందు తన రిటైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కొత్త ఎంఐ స్టోర్‌ను ప్రారంభించామన్నారు. ఆఫ్‌లైన్ విస్తరణతో వినియోగదారులకు షవోమీ ఇండియా ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లు, సరసమైన ధరలో స్మార్ట్‌ఫోన్‌లు, జీవనశైలి ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో లీనమయ్యే అనుభవాన్ని, లోతైన ఎంగేజ్‌మెంట్‌ను అందిస్తుందని వెల్లడించారు. కొత్త ఎంఐ స్టోర్‌లు రిటైల్ అనుభవాన్ని సరికొత్త స్థాయికి తీసుకువెళతాయి. ఇంటరాక్టివ్ డెమోలు నిపుణులమార్గదర్శకత్వంతో, వినియోగదారులు షవోమీ తాజా సాంకేతికతలను అర్థం చేసుకోవడం, ఆస్వాదించడమే కాకుండా ఈ స్టోర్‌లలో సంతృప్తికరమైన షాపింగ్ అనుభవాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీటీడీ మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ కోర్సులో ప్రవేశాలకు సెప్టెంబర్ మొదటి వారంలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నారు. ఈ కోర్సులో చేరదలుచుకున్న విద్యార్థులు పాలిసెట్ కౌన్సిలింగ్ (2వ విడత)లో డిసిసిపి కోర్స్ ఆప్షన్ ను, కాలేజీ కోడ్ ఎస్పీడబ్ల్యుటి ఆప్షన్ గా ఎంచుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కోర్సులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే ఉంటుందని. విద్యార్థినులకు ఉచితంగా హాస్టల్ సదుపాయం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది. మరిన్ని వివరాలకు సెల్ నెం. 98487 97024, 62815 63804, 62810 94304 నంబర్లలో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

అంబేద్కర్ భవన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పాకాల : స్థానిక పట్టణంలోని అంబేద్కర్ భవన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అంబేద్కర్ భవనంలో కమిటీ సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా నాగరాజ, ప్రధాన కార్యదర్శిగా డి ఆర్ ప్రకాష్ ,ఉప కార్యదర్శిగా గోపాలయ్య, కోశాధికారిగా శివప్రసాద్ ,ఆర్గనైజింగ్ సభ్యులుగా ప్రభాకర్, నరసింహులు, చిన్నబ్బ, బాలకృష్ణ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకై రాజకీయాలకు అతీతంగా పని చేస్తామని , నిస్వార్థంతో ,ఐక్యంతో, ఏకాభిప్రాయంతో పనిచేసి జాతికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందయ్య మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబును గెలిపించుకుందాం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత పిలుపు నిచ్చారు . మండలంలో ఆదివారం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఆలత్తూరు, కాటూరు, వెస్ట్ వరత్తూరు పంచాయతీ లలో మహాశక్తి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు నిర్వహించారు సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ హెలెన్, సత్యవేడు నియోజకవర్గ మహిళా నాయకురాలు వరలక్ష్మి భవిష్యత్ గ్యారంటి మహిళా శక్తి , ద్వారా గ్రామాలలో ప్రజలకు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో వివరించారు, తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహిళలకు ప్రకటించిన పథకాలను వివరించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు గెలవడం ఇప్పుడు చారిత్రక అవసరం అన్నారు మహిళలకు మహిళ శక్తి ,యువతకు యువ గళం, రైతులకు అన్నదాత, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్, పథకాలతో ప్రజలను అభివృద్ధి పరచడానికి చంద్రబాబు నాయుడు కార్యప్రాణాలకు చేశారన్నారు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు నిరం తరం ప్రజలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తే వైసిపి పరిపాలన పాలకులు, బూతులు పై దృష్టి పెట్టి సమాజాన్ని సిగ్గుపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, గ్రంథాలయం మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, మధు నాయుడు,మునిరాజా,దాము,ధనంజయ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

28 నుంచి కార్వేటినగరంలో తెప్పోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీకి చెందిన కార్వేటినగరం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. మొదటి రోజు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, రెండు, మూడవ రోజుల్లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారికి ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్తు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పురిటిపాలెంలో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం పోటుపాలెం పంచాయతీ పురిటిపాలెం గ్రామంలో ఆదివారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు అందించే పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు గుండాల లీలావతి, మట్టం శ్రావణి, శ్రీదేవి, సుబ్బమ్మ, వెంకటేశ్వర్లు రాజు, నెలబల్లి భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, నరేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డిని కలిసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర అటవీ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ మరియు మండల వైసీపీ అధ్యక్షులు బాబు రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరామని ముఖ్యంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్ల అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లామనీ కొత్తగా సిమెంటు నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేయాలని కోరడంతో వెంటనే స్పందించిన ఆయన కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని వారు తెలిపారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ మండల వైసీపీ కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం మరియు సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు .

టీసీఎల్ టీ షర్ట్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో టీచర్స్ క్రికెట్ లీగ్ (టీసీఎల్) టీ షర్ట్స్ ను ఆవిష్కరించారు. ఈనెల 25, 26, 27 వ తేదీలలో టీసీఎల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సభ్యులు కరిముల్లా, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ఉపాధ్యాయులు మురళీ సింగ్, బాబర్, చంద్రశేఖర్, మణి, సతీష్ పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి కృషి : సెక్రటరీ బాలచంద్ర

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ నిర్వహించిన మెడికల్ క్యాంపులో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని వైద్య పరీక్షలు పొందారు. ఈనెల 6వ తేదీన 304 మందికి 42 రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. ఆ మెడికల్ రిపోర్ట్స్ కు సంబంధించి నగరంలోని ప్రముఖ ఆసుపత్రుల వైద్యులచే మెడికల్ క్యాంపును నిర్వహించారు. తిరుపతి రుయా, డీబీఆర్ అండ్ ఎస్కే, సంకల్ప, శ్రీ సాయి సుధా ఆసుపత్రుల నుంచి డాక్టర్ రవితేజ, డాక్టర్ అనూష, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ గాంధీ, డాక్టర్ హిమబింధు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందులను పంపిణీ చేశారు.

- జర్నలిస్టుల ప్రమాద భీమా: తిరుపతి ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కట్టించి వారి భద్రతకు భరోసా ఇవ్వనున్నట్లు ప్రెస్ క్లబ్ సెక్రటరీ పి.బాలచంద్ర తెలిపారు . మెడికల్ క్యాంపు సందర్భంగా వైద్యులను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రమాద భీమా ప్రీమియంను పూర్తిగా చెల్లించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రెస్ క్లబ్ కి సొంత స్థలం సాధించేందుకు కమిటీ పనిచేస్తోందని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. హెల్త్ చెకప్ మెడికల్ క్యాంపును పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సహకరించిన ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లకు జర్నలిస్టుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జాయింట్ సెక్రటరీలు లావణ్య కుమార్, ద్వారకనాథ్, ఈసీ నెంబర్లు వరప్రసాద్ రావు, లావణ్య కుమార్, సంజీవి సునీల్, పరంధామ రెడ్డి, పూర్వపు కమిటీ సభ్యులు ప్రకాష్ బాబు, పులిగోరు శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కశ్యప మహర్షి జయంతి



విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల ఆస్థాన మండపంలో టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ విఖనస మహర్షి శిష్యులలో ఒకరైన శ్రీ కశ్యప మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ విఖనస మహర్షి రచించిన వైఖానస భగవత్ శాస్త్రం ప్రకారం తిరుమల శ్రీవారికి ఆరాధనలు జరుగుతున్నాయని చెప్పారు. కశ్యప మహర్షి రచించిన జ్ఞాన కాండ గ్రంథం ఎన్నో వైఖానస ఆలయాలలో నిర్వహించే ఆరాధనలకు అత్యంత ప్రామాణికంగా నిలుస్తోందన్నారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి అవసరమైన భూపరీక్ష, శంకుస్థాపన, మండపాల నిర్మాణం, ఆలయ నిర్మాణశైలి, విగ్రహ ప్రతిష్టకు సంబంధించిన జ్ఞానం ఈ గ్రంథంలో ఉందన్నారు. అనంతరం జి.శ్రీలక్ష్మీ నృత్య నీరాజనం సమర్పించారు ఈ కార్యక్రమంలో వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ అధ్యక్షులు శ్రీ రాఘవాచార్యులు, కార్యదర్శి శ్రీ జి.ప్రభాకరాచార్యులు, ప్రముఖ పండితులు శ్రీ రామకృష్ణ శేషసాయి, శ్రీ ముత్తుభట్టాచార్యులు, శ్రీ శ్రావణ్ కుమార్, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీ పురుషోత్తం, ధర్మగిరి వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పైపులైన్లు ధ్వంసం - ఎస్ఐకు ఫిర్యాదు

విశాలాంధ్ర-చిల్లకూరు : తొణుకుమాల గ్రామ పంచాయతీ సర్వే నంబరు 119లో గత ఐదు సంవత్సరాల కాలంగా జామ , నిమ్మ, మామిడి మరియు అంతర పంటలుగా నువ్వు తదితర సాగు కోసం వాగులో బోరు నిర్మించి , భూమిలో 5 మీటర్ల లోతులో పైపులు వేసి, సోలార్ వ్యవస్థ ద్వారా మోటార్ సాయం తో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో నీటిని వినియోగించి సాగు చేసుకుంటూ ఉంటే , ఇటీవల కాలంలో నెల్లూరు జిల్లా, నెల్లూరు కు చెందిన రమేష్ రెడ్డి స్థానిక అన్నంబాక గ్రామవాసి పొనకా శేషరెడ్డి మద్దతు తో పైపులైన్ ధ్వసం చేయడంతో ఎస్ ఐ బి. గోపాల్ ద్రుష్టి కి తేవడం జరిగింది అని రైతు ఆదివారం తెలిపారు. అయితే తాను ఆధ్యాత్మిక అవసరాల కోసం దూరప్రయాణంలో ఉండగా బోరు , సోలార్ వ్యవస్థ అద్రుశ్యం అవడంతో సదరు విషయం చిల్లకూరు పోలీసువారికి తెలియ చేయడం జరిగింది అని వారి తదుపరి చర్యలను తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ మధ్యాహ్నం వరకూ స్టేషన్ వద్ద అందుబాటులో లేక పోవడంతో, పోలీసు స్టేషన్ ముఖ్య అధికారి ఎస్ఐ తర్వాత అందుబాటులో ఉన్న రైటర్ నాపూరయ్య కు ఫిర్యా దు ఇవ్వడంతో వారు ఫిర్యాదు పూర్తిగా చదివి, ఉన్నత అధికారులకు అందచేస్తామన్నారు. తిరు పతి జిల్లా సీనియర్ సిపిఐ నాయకులు సిహెచ్. ప్రభాకర్, గూడూరు నియోజకవర్గ సిపిఐ కార్య దర్శి శశికుమార్ రైటర్‌తో భాదిత చల్లా వెంకటేశ్వర్లు తో కలసి మాట్లాడుతూ, తగు చర్యలు తీసు కోవాలని,ఈవిషయంఉన్నతాధికారులతో కూడా కలసి తదుపరి కార్యాచరణ ఉంటుంది అన్నారు.

తుడా చైర్మెన్ మోహిత్ రెడ్డికి అభినందనలు తెలిపిన గుణశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పెరు మాళ్ళ పల్లి వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు పెద్ద మంగారి గుణశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా అభినం దనలు తెలియజేశారు. ఆదివారం పెరుమాళ్ళపల్లిలోని గుణశేఖర్ రెడ్డి నివాసం వద్ద వెళ్లి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గుణశేఖర్ రెడ్డిని పరామర్శి ంచారు.తుడా చైర్మెన్ గా మోహిత్ రెడ్డి నియమితులైన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

జేవీవీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : జన విజ్ఞాన ఆధ్వర్యంలో గూడూరు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఆది వారం దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఆర్ఆర్ ప్రొవిజన్స్ అధినేత ప్రభా కర్ రెడ్డి దాతృత్వంలో ముఖ్య అతిధి సర్పంచ్ జగదీష్ చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో ప్రతి నెలా మూడవ ఆదివారం దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తారీఖున భోజనాలు, ప్రతి నెల 3వ ఆదివారం వికలాం గులకు కూరగాయలు, గుడ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జేవివి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ విద్యార్థులకు సైన్స్ పరీక్షలు నిర్వహిస్తూ, సేవా కార్యక్ర మాలు కూడా చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదీష్, చెంచునారాయణ, రామమోహన్, గుర్రం విజయ్ బాబు, కటకం శ్రీను, రాధయ్య, మురళీ సింగ్, సుబ్రహ్మణ్యం, అశోక్, విష్ణు, శంకర్, చిన్నయ్య, రాజేష్, సుధీర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్సాఫ్ ఆర్డీఓ

42వ సారి రక్తదానం చేసిన ఆర్డీఓ..

విశాలాంధ్ర - గూడూరు : సేవకు మరో పేరుంటే కచ్చితంగా ఆర్డీఓ కిరణ్‌కుమార్ అని పిలవొచ్చని గూడూరు నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఆయన ఒక గొప్ప అడ్మినిస్ట్రేటర్ మాత్రమే కాకుండా సేవాతత్పరుడు. 24 గంటలూ బడుగు బలహీన వర్గాలలో చైతన్యం తీసుకురావడం, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషిచేయడం, ఆపన్నులను ఆదుకోవడం ఆయన జీవన విధానంలో సహజ ప్రక్రియలయ్యాయి. జన్మనిచ్చిన మాతృమూర్తి సరోజనమ్మ జన్మదినోత్సవాన్ని సొంత ఖర్చులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించిన సేవాతత్పరుడంటే అతిశయోక్తి కాదు. ఒక్క రోజులోనే గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సుమారు 200 మంది బాలిం తలు, శిశువులకు, డయాలసిస్ రోగులకు పండ్లు, దుస్తుల పంపిణీ, అక్కడే ఉన్న బ్లడ్ బ్యాంకులో బీఎఫ్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరంలో స్వయంగా 42వ సారి రక్తదానం చేసి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. అనంతరం పట్టణంలో నిరాదరణకు గురైై వృద్ధాశ్రమంలో తలదాచు కుంటున్న వృద్ధులకు చీరలు, లుంగీలు పంపిణీ చేసి, నెలనెలా అవసరమైన బియ్యం సొంత నిధు లతో అందిస్తామని, అలాగే ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఆయన ఆశ్రమ నిర్వాహకులతోపాటు వృద్ధులకు సొంత కొడుకులా భావించాలని కొండంత బరోసా ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా చేసిన ఆర్డీఓ సేవలు ఆజరామజరం. అనంతరం గూడూరు మండలం చెమిర్తి గ్రామంలో పేద ప్రజల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేదలందరికీ వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి మందులు అందించారు. పట్టణ ప్రజలు వ్యాధుల పట్ల ఎంతోకొంత అవగాహన కలిగి ఉంటారని, గ్రామీణ ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచేందుకే ఇటువంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆర్డీఓ కిరణ్ కుమార్ పేర్కొనం ఆయన దూరదృష్టికి, పేద ప్రజలంటే ఆయనకున్న అభిమానం, ఆప్యాయతలకు నిదర్శనం. అందుకే గూడూరు డివిజన్ ప్రజలు హ్యాట్సాఫ్ ఆర్డీఓ అంటూ సేవా తత్పరుడు, పేదల బంధు ఆర్డీఓను కీర్తిస్తున్నారు.

CTP ఆపరేటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు CTP ఆపరేటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

------- అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ -------

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఆదివారం ఉదయం ఎం ఎస్ పి పలమనేరు నియోజకవర్గ ఇంచార్జ్ సి.వెంకటాచలం మాదిగ, నియోజకవర్గ ఇంచార్జ్ యువరాజ్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ మాట్లా దుతూ...ఆగస్టు మూడవ వారంలో జరిగే చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ దుడ్డు రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. అదేవిధంగా చిత్తూరు జిల్లా లోని అన్ని నియోజకవర్గ మండల ఇంచార్జ్ లు యుద్ధ ప్రాతిపదికన ప్రచారం చేసి పోరాటమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో మరింత వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఎం ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్ కుమార్ మాదిగ, యువసేన మాజీ జిల్లా అధ్యక్షులు మా టూరి మురళి మాదిగ, రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, సోమల మండల నాయకులు సగినాల మొగిలీశ్వర మాదిగ, పలమనేరు నియోజకవర్గ నాయకులు ఈశ్వర్ మాదిగ,సోమల మండల ఇంచార్జ్ నెల్లిమంద రవి మాదిగ, పెద్దపంజాని మండల ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

27న విద్యార్థులకు బహుమతులు ప్రధానం



విశాలాంధ్ర - పలమనేరు : రానున్న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఆదివారం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసినాథం నాయుడు తెలిపారు. 80మందికి పైగా విద్యార్థులు 100కు పైగా పద్యాలు చెప్పడానికి పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. వారందరికీ ప్రశంస పత్రం జ్ఞాపిక పుస్తక బహుమతులు అందిస్తామన్నారు. మొదటి 5 స్థానాలలో నిలిచిన పిల్లలకు పై బహుమతులతో బాటు నగదు కూడా అందించునున్నట్లు తెలిపారు.

ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం : యుటిఎఫ్

విశాలాంధ్ర - పలమనేరు : ఉద్యోగ ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సర్వహక్కులు ఉద్యమాల ద్వారానే సాధించబడ్డాయని పాల కుల దయాదాక్షణ్యాల మీద ఆధారపడి హక్కులు రాలేదని యుటిఎఫ్ చిత్తూరు జిల్లా మధ్యంతర కౌన్సిల్లో మాట్లాడిన వక్తలు ఆదివారం పలమనేరులోని లైన్స్ క్లబ్ సమావేశ మందిరంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడుఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ విట్టపు బాలసుబ్రమణ్యం మాట్లాడు తూ...గతంలో సాధించుకున్న హక్కులను పాలకవర్గాలు కాల రాస్తున్నాయని ప్రజాస్వామిక హక్కులు లేకుండా చేస్తున్నాయని వీటిని కాపాడుకోవడానికి నిరంతరం ఉద్యమాలుచేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం సంబంధాలు కలిగివుండి ప్రభుత్వ విద్యారంగాన్ని తద్వారా ప్రభుత్వ పాతశాలల నుర క్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉపాధ్యాయ హక్కులను సాధించడానికి గడిచిన50 సంవత్సరాలు యుటిఎఫ్ నిరంతరం కృషి చేసిందని ఉపాధ్యాయుల హక్కులు కాపాడడానికి ఎంతోమంది నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారనితెలియజేశారు. నిర్బంధాలు ఒత్తుడులు ఎదురైనా ప్రభుత్వం విద్యా రంగాన్ని కాపాడటం కోసం ఉపాధ్యాయుల సంక్షేమాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తుం దనితెలియజేశారు. ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులకు బోధించాలని ప్రజాతంత్రహక్కుల్ని నేర్పించా లని కోరారు. 117 జీవోను రద్దు చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోలేని117 జీవోను రద్దు చేసే పోరాటాలలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిరత్నం, రెహనా బేగం,ప్రసన్న కుమార్,సిపి ప్రకాష్,కృష్ణమూర్తి, ఏకాంబరం, ఈశ్వర్,మహేంద్ర, మణి గండన్ ,రెడ్డప్ప నాయుడు,ముని రాజా,యుగంధర్,ఓబుల్ రాజు,గంగరాజు,గిరిధర్ గుప్తా,నా గార్జు న, భువనేశ్వరి,సరితా, రమణ,దీనవతి,హేమచంద్రారెడ్డి, శివకుమార్, బాబు,గురుమూర్తి, శ్రీనివా సులు, గురునాథం,నిర్మల,శివశంకర్,పాపయ్య,నాగభూషణం,పురుషోత్తం,సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ ప్రధాన ధ్యేయం: ఎమ్మెల్యే



విశాలాంధ్ర- చిత్తూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం గడప గడప కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఓబనపల్లి తైత ప్రాంతాల్లో గడపగడప కార్యక్ర మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు అందాయా లేదా అన్న విషయాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా కొందరు స్థాని కులు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఆర్కేవిబి పేటలో మంత్రులు పెద్దిరెడ్డి, నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని ఆర్కెవిబి పేట గ్రామంలో శివాల దామోదర్ రెడ్డి తల్లి శివాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం లక్ష్మమ్మ కర్మ క్రియలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, వైసిపి సీనియర్ నాయకులు ఈవి మునస్వామి రాజు, మాజీ జెడ్పిటిసి దేవికి లోకనాథరెడ్డి, రాష్ట్ర వైసిపి యువత ప్రధాన కార్యదర్శి ధనంజయ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ పురంధర్,శేషాద్రి,సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో కోదండ రామాలయ కుంభాభిషేకఉత్సవాలు

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం బందారు వారి పల్లె కురవ పల్లెలో శ్రీ కోదండ రామాలయం నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహణం నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతి పూజ, గంగ పూజ ,అంకురార్పణ, కలశ స్థాపన, నవగ్రహ హెూమం, సుదర్శన హెూమం నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ గణపతి హెూమం, బింబసుద్ధి, జలాభివనం, పుష్పాభిమానం చతుర్వేద పారాయ ణం నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదం అందిం చారు. ఆలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం నిర్వహిస్తారని ఆలయ నిర్వహకులు తెలిపారు. ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు, సోమశేఖర్ దీక్షితులు, మంజునాథ గురుకుల్, మల్లేష్ భరద్వాజ్ వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా నాగ రాళ్ల విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం ఎర్రపాపి రెడ్డి గారి పల్లెలో ఆదివారం నాగ రాళ్ల విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహిం చారు. ఉదయం హెూమాలు నిర్వహించి వేదమంత్ర పుష్పాలతో విగ్రహాలను ప్రతిష్టించారు అనంతరం అశ్వత్థ నారాయణ కళ్యాణోత్స వాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు.

మంత్రులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద ఆదివారం ఎంపీపీ లతా బాలాజీ ఆధ్వర్యంలో మంత్రులు డిప్యూటీ సీఎం నారాయణస్వామి, పెద్దిరెడ్డి నా రామచంద్ర రెడ్డికి సాలువలు కప్పి పెద్ద ఎత్తున బాణ సంచాల పేల్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ కుమారులను మంత్రి పెద్దిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ధనుంజయ వర్మ, జె సి ఎఫ్ కన్వీనర్ పురంధర్, వైసిపి నాయకులు పట్టాభిరెడ్డి పురుషోత్తం రాజు, ధన శేఖర్ వర్మ, ఏకాంబరం, ధనరాజ్, ఏఎంసి వైస్ చైర్మన్ గోపి, గోపీనాథ్, మురగయ్య, శివ ప్రకాష్ మొదలి, ఎంపీటీసీలు సర్పంచులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

23న చిత్తూరులో జాబ్ మేళా

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న చిత్తూరు లోని స్థానిక పి.వి.కె.యన్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు యమ్.యల్.ఎ ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ఈ జాబ్ మేళాకు సంబందించి గోడ ప్రతులను ఆదివారం సాయంత్రం యమ్.యల్ ఎ ఆరని శ్రీనివాసులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ మాట్లాడు తూ ఇందులో అమర రాజా గ్రూప్ ,అపోలో ఫార్మసీ, డిక్సన్ టెక్నాలజీస్, ఫ్లిప్ కార్ట్, చాతుర్య స్కిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కోజెంట్ ఈ సర్వీసెస్, పేటీయం, ఫింకేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, బ్లూ స్టార్ క్లయిమేటిక్ లిమిటెడ్, హెచ్ డి బి ఫైనాన్సియల్ సర్వీసెస్, మహీంద్రా హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ట్రాన్స్ హెూమ్ ఇండియా సర్వీసెస్, ముతూట్ ఫైనాన్స్ లిమిటెడ్, అగిల్ ఎయిర్పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫ్లెస్ ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ లిమిటెడ్ మరియు టిసిఎల్ కంపెనీల వారు మెగా జాబ్ మేళా లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత పదవ తరగతి మరియు ఇంటర్ / డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యన్. గుణశేఖర్,

జిల్లా ఉద్యోగ ఉపాధి అధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు. సమగ్ర సమాచారం కోసం 7893110120 / 6300954441 ఈ ఫోన్ నెంబర్లు ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

పల్లెల్లో రెచ్చిపోతున్న గ్రామ సింహాలు

- పెరుగుతున్న కుక్క కాటు బాధితులు
- 20 నెలల్లో 834 మంది ఆసుపత్రిపాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

విశాలాంధ్ర -వెదురుకుప్పం: పల్లె ప్రాంతాల్లో గ్రామసింహాలు విపరీతంగా వృద్ధి చెంది చిన్నపిల్లలు,మూగజీవాలు, వృద్ధులు, రహ దారి పై వెళ్లే వాహన చోదకులపై దండయాత్ర చేస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా దాడులకు పాల్పడి గాయపరుస్తున్నాయి.వీటి వల్ల మరి కొందరు వాహన చోదకులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ క్రమంలో వెదురుకుప్పం మండలంలో లెక్కలేనన్ని ఎటాక్లు చేసి పలువురు ఆసుపత్రి పాలయ్యారు.ఇదే క్రమంలో లెక్కకు మించిన మూగజీవాలను కుక్కల దాడిలో పోగొ ట్టుకున్న రైతులు కోకొల్లలు. వివరాలలోకి వెళితే... వెదురు కుప్పం మండలంలో 25 గ్రామ పంచాయతీ లు,222 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో వీడి కుక్కలు వృద్ధి చెంది సుమారు 50 నుంచి 100 వరకు స్వైర్యవిహారం చేస్తుంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా పల్లె జనాలపై ఆలాగే మేకలు,పశువులు, గొర్రెలపై దాడులు చేస్తు న్నాయి.ప్రధానంగా వాహన చోదకులు పై అటాక్ చేస్తున్నాయి.తద్వారా కొందరు ప్రమాదాలకు గురై అవయవాలు కోల్పోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో గతేడాది పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 506 మంది కుక్క కాటు బాధితులు చికిత్సలు చేయించుకున్నారు.ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 7 నెలల్లో 328 మంది కుక్క కాటుకు గురయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ఇంక కుక్కల విజృంభనతో ప్రమాదాల్లో అవయవాలు పోగొట్టుకున్నవారు కోకొల్లలుగా వున్నారు.ఇంక మూగజీవాలు పరిస్థితి దారుణంగా తయారైందని చెప్పొచ్చు.మేతకు వెళ్ళినప్పుడు కుక్కల గాయపరిచిన విషయం రైతులు సకాలంలో గుర్తించక పోగా రాబిస్ వ్యాధి సోకి మృత్యువాత పడుతున్నాయి.పాడి రైతులు జీవనోపాధి కోల్పోతు న్నారు.ఎన్నోసార్లు గ్రామీణ ప్రాంతాల్లో బాధితులు ఫిర్యాదులు చేసినా మండల స్థాయి అధికార యంత్రాంగం పట్టించుకొన్న పాపానపో లేదని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఉదాహరణకు ఇటీవల మండలంకేంద్రంలో ఒకటి రెండు రోజుల వ్యవధిలో ఓపిచ్చి కుక్క సుమారు 25 మందిని గాయప రచడం గమనార్హం.ఈ క్రమంలో బ్రాహ్మణ పల్లి గ్రామంలో రెండు రోజులుల్లో సుమారు 30 గొర్రె, మేకపిల్లలని హతమార్చిన సంఘటనలు ఉన్నాయి.ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందని ఆరోపణలు ఉన్నాయి. మరో విశేషం ఏమంటే గ్రామ పంచాయతీ స్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన పంచా యతీ అధికారులు కొన్ని ప్రాంతాల్లో చికెన్ అంగళ్లలోని వ్యర్థాలను రోడ్ల పక్కనే వేస్తున్న చోద్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. రోడ్డు వైపులా వేసే కోడి వ్యర్థాలను కుక్కలు తింటూ వాహన చోదకులపై దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతో పంచాయితీ అధికారుల పనితీరుపై పల్లెజనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలను అదుపు చెయ్యడంలో అధికా రులు కొన్ని సంవత్సరాలుగా చర్యలు తీసుకోక పోవడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.అలాగే స్థానిక మండల అధికారులు అనిమల్ బర్త్ కంట్రోల్ డిపార్ట్మెంట్ ద్వారా గ్రామాల్లోని వీడి కుక్కలకు (కుటుంబ నియంత్రణ)శాస్త్ర చికిత్సలు చేసి అదుపు చేసే చర్యలకు ప్రతిపాదనలు చెయ్యాలని పల్లెవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీధికుక్కల బారి నుంచి పల్లెల్లోని పశుసంపదను,జనాన్ని రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కత్తెరపల్లి నూతన సర్పంచ్గా నవీన

నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ నవీనాను గజమాలతో సన్మానం

విశాలాంధ్ర కార్వేటినగరం : మండలంలోని కత్తెరపల్లి సచివాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, సి.నవీన చే ఎంపీడీవో మోహన మురళి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా నాలుగవ వార్డు సభ్యురాలు ఎం.రేఖాచే ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నవీన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ కత్తెరపల్లి పంచాయతీ ప్రజల ఆశీస్సులతో చిరంజీవి రెడ్డి భార్య నవీను ఏకగ్రీవంగా అన్ని పార్టీల సభ్యులు సహకారం వల్లే ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. అదేవిధంగా మాజీ తుడా ప్లానింగ్ అధికారి కె.కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి కృషి మేరకు ఇలా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగిందని తెలిపారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సర్పంచ్ను గజమాలతో సన్మానం నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ నవీనాను గజమాలతో పట్టాభిరెడ్డి సత్కరించారు. అదేవిధంగా ఎంపీపీ లతబాలాజీ, సర్పంచులు గుణవతి లోకనాథం నాయుడు, ధనంజయ వర్మ, ధన శేఖర్ వర్మ, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనుంజయ రెడ్డి, మండల కన్వీనర్ శేఖర్రాజు, పట్నం ప్రభాకర్ రెడ్డి,పురంధర్, కుప్పయ్య ,కార్యదర్శులు లక్ష్మి, వాసులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఈవొఆర్డి లక్ష్మీపతి, రాజగోపాల్ రెడ్డి, ధనగిరి రెడ్డి,పద్మనాభ రెడ్డి, ఇవి చందు, తదితరులు పాల్గొన్నారు.

రోజా,నారాయణస్వామిలను క్యాబినెట్ నుండి తొలగించాలి: టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు: సాక్షాత్తు మంత్రి రోజా సొంత నియోజకవర్గంలోని పుత్తూరు రూరల్ మండలం ,గొల్లపల్లి గ్రామంలో ,పాలక్షమ్మ దేవాలయానికి దళితులను రానీకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకోవడం దారుణమని ఇందుకు బాధ్యతగా మంత్రులు రోజా, నారాయణస్వామిలను వెంటనే క్యాబినెట్ నుంచి బర్త్ అఫ్ చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం టిడిపి నేతలు సప్తగిరి ప్రసాద్, షేక్ ,రవి తదితర నేతలు విలేకరులతో మాట్లా డుతూ పుత్తూరులో మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న తన సొంత నియోజకవర్గంలో, దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం సిగ్గు చేటని. సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి కాపురం ఉన్నటువంటి పుత్తూరు పట్టణం సమీపం లో ఇటువంటి అనాగరిక చర్య జరగడం సభ్య సమాజం సిగ్గుతో తల దించుకోవాలన్నారు. రోజా, నారాయణస్వామి లు మంత్రి పదవులకు అనర్హులని వీళ్ళకి దళితులపైన ఏమాత్రం ప్రేమంటే ఒక్క క్షణం కూడా మంత్రివర్గంలో కొనసాగే హక్కు లేదన్నారు. ఒకపక్క దళితులకు నేను మేనమామ అని ముఖ్యమంత్రి పెద్ద పెద్ద డైలాగులు చెప్పటం కులం చూడం మతం చూడం ప్రాంతం చూడమని ఉపన్యాసాలు దంచడం ,మరోపక్క పుత్తూరు పట్టణంలో పాలాక్షమ్మ దేవాలయంలో దళితులకి ప్రవేశం లేకపోవడం, దళితుల్ని ఆలయానికి రానీయ కుండా అడ్డుకోవడం అనాగరిక చర్య అన్నారు . మరోపక్క పాలాక్షమ్మ విగ్రహ ఊరేగింపు దళితుల వాడకు రానీకుండా ఆడుకోవడం దుర్మార్గమన్నారు .15 రోజులకు మునుపే ఈ యొక్క అంశం పైన దళితులు స్పందనలో అర్జీ ఇచ్చినప్పటికి, కూడా జిల్లా అధికార యంత్రాంగం గాని, ఎవరు స్పందించకపోవడం విచారకరమన్నారు. జిల్లా అధికార యంత్రాంగము, పోలీసు యంత్రాంగం యొక్క నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని ,తక్షణం మంత్రి రోజా , ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిలు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలుల

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఆదివారం ధర్మ పథం కార్యక్రమంలో భాగం గా శ్రీ లంభోదర కల్చరల్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నృత్య హారతి అను కార్యక్రమం భరత నాట్యం కూచిపూడి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాల నుంచి విచ్చేసిన భరతనాట్యం, కూచిపూడి, కళాకారులు దాదా పు 100 మంది కళాకారులచే ప్రదర్శన నిర్వహిం చడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు సివిల్ జడ్జి శ్రీ కరుణ కుమార్ , విచ్చేసి పాల్గొన్నారు, జడ్జి గారు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగా నా పాదాభివందనం, భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిం చడానికి ఇలాంటి కళాకారులు తీర్చిదిద్దాలని తెలిపారు, ఈ కార్యక్ర మంలో అమ్మ ఒడి ఫౌండర్ శ్రీ పద్మారావు నాయుడు, లంబోతుల అకాడమీ వారు,అశోక్నక్క,రాధాకృష్ణ,శివకుమార్,భావననారాయణ, పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని చిన్న కొండ మారి గ్రామంలో ఆదివారంమదనపల్లి లైన్స్ క్లబ్ వారిచే చౌడేపల్లి పశువైద్యాధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు గ్రామంలో 180 పశువులకు ముడత చర్మవ్యాధి రాకుండా టీకాలు వేశారు మరియు ప్రథమ చికిత్సలు దూడలకు నట్టాల నివారణ మందు పంపిణీ చేశారు పశువులకు ఈగలు దోమలు నివారణ కోసం బూటాక్స్ స్ప్రే చేశారు గర్భకోశ వ్యాధులు నివారణ కోసం మందులు పంపిణీ చేశారు పాడి పశువులకు మినరల్ మిక్చర్ కాల్షియం పౌడర్ కాల్షియం బోలస్ రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోవర్ధన్ ప్రతాప్ రెడ్డి హరిత మణికుమార్ రెడ్డి ప్రసాద్ బాలాజీ పాల్గొన్నారు మదనపల్లి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్ సుబ్బారెడ్డి సెక్రటరీ కరుణాకర్ రెడ్డి దేశాయ్ జయదేవ రెడ్డి వి సునీల్ ట్రెజరర్ గా వ్యవహారి స్తున్నారు పాడి రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహణ సమావేశం మరియు మానవహారం నిర్వహించారు. పీహెచ్సీ నుండి వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అందరికీ కరపత్రాలు పంపిణీ చేశారు. బ్రిటీష్ డాక్టర్ మరియు శాస్త్రవేత్త అయిన డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ గారు ఆడ అనాఫిలస్ దోమ కాటు ద్వారా మలేరియా వ్యాధి ఒకరి నుండీ ఒకరికి వ్యాపిస్తుంది అలాగే ఆడ అనాఫీలస్ దోమల లి జరిగే జీవిత చక్రాన్ని తెలియ చేసిన రోజునే "ప్రపంచ దోమల దినోత్సవం"గా జరుపుకుటారు.ఈ కార్యక్ర ంలో డాక్టర్ ప్రియాంక డాక్టర్ ప్రవీణ మరియు కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ మూర్తి, లు దయాకర్, సురేష్, నీహారిక, వినీశ, అశ్విని, లక్ష్మి, రోజా, మరియు లు దీన, అంజలి, విష్ణు దేవి, దేవి ప్రియ, గజలక్ష్మి, చరిత, సూర్య కళ, పుష్ప లత, ప్రేమ లత మరియు లాబ్ టెక్నీషియన్లు వంశీ, లోకేష్ మరియు సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పై ఫోన్ ద్వారా, నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసే నిమిత్తం సోమవారం (నేడు) యువర్ కమిషనర్... స్పందన కార్యక్ర మాలను నిర్వహించ నున్నారు. సద్వినియోగం చేసుకోండని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ దామలచెరువు హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అర్జీలు, ఫిర్యాదులు ఇచ్చేవారి కోసం ఉదయం 10:30 నుంచి "స్పందన" కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చునని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛంధ సేవలందిస్తున్న మహతి ఫౌండేషన్

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండల కేంద్రమైన బైరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన మహతి ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ, ప్రజల మన్ననలు పొందుతు న్నారు. స్థానిక బాలుర హై స్కూల్ నందు నెలలో ప్రతి రెండవ ఆది వారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరానికి కుప్పం పి ఇ ఎస్ డాక్టర్ల బృందం సహకరిస్తూ ఉండడం వల్ల ఉచిత మెగా వైద్యా శిభిరాలు,ఉచిత కంటి వైద్య శిబిరం తరచూ ఏర్పాటుచేయ డం జరుగుతున్నది.మండలంలోని మారు మూల గ్రామాల్లో (అటవీ సరిహద్దు ప్రాంతాలు) వృద్దులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించకుండా ,రోగాల భారీన పడి,మంచానికే పరిమితమై అవస్థలు పడుతున్న వారికి సహాయం చేసే దిశగా గడచిన మాసాలు నుండి వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలోని మారు మూల ప్రాంతాలకు ప్రత్యే కించి పి ఇ ఎస్, మహతి ఫౌండేషన్ సిబ్బంది అవగహన కల్పిస్తూ, ఆటో అనౌన్సమెంట్,కరపత్రాలు పంపిణీ ద్వారా పెద్ద ఎత్తున పి ఇ ఎస్ ఆసుపత్రి సేవలను మండల కేంద్ర ప్రజలు వినియోగించుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదినారాయణ రాయ్ మాటాడుతూ సుమారు 250 మంది వృద్దులు పాల్గొనడం జరిగింది. ఇందులో ఎక్కువ మంది కంటి సమస్యలపై చికిత్స లు తీసుకోవడం జరిగిందన్నారు. కంటి లోపం అధికంగా ఉన్న వాళ్ళని 50మందిని ఆపరేషన్ కొరకు,జనరల్ సమస్యలుకు 20 0మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. విచ్చేసిన వృద్దులకు మహతి ఫౌండేషన్ వారు అన్నదానం ఏర్పాటు చేయడం, ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నది. అదేవిధంగా బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరచు గర్భవతులకు పోషకాహారాలు అందించేటువంటి కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నారు.అదేవిధంగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి మరియు ఆర్థిక సహాయం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు మహతిఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ నాగరాజు తెలిపారు.

సహృదయ చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హెూమ్కి రెండు లక్షలు విరాళం

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయతీ తాళం బెడువారిపల్లి నందుగల సహృదయ చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హెూం కు పోతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు చొరవుతో బెంగళూరుకు చెందిన బిల్డర్ ఉప్పలపాటి బాలాజీ నాయుడు రెండు లక్షలు చెక్కును ఓల్డ్ ఏజ్ హెూమ్ చైర్పర్సన్ వి .సుమతి దగ్గర అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఓల్డ్ ఏజ్ హెూమ్కి విరాళం ఇచ్చిన బాలాజీ నాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చిగరపల్లి గణేష్రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రతాప్రెడ్డి, ధనచంద్రారెడ్డి,ఎంపీటీసీ లతారాజేష్రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ నరేంద్రరెడ్డి, బీసీ నాయకులు శేఖర్, సురేష్ రెడ్డి, టేరిన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి,భాస్కరరావు, వేణుగోపాల్ , సురేందర్ రెడ్డి, రాజారెడ్డి, మహేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, నాయుడు, నూతన ప్రసాద్ ,ధనంజయ, బుల్లెట్ రాము, ప్రసాద్ ,శేషాద్రి, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కురవపల్లెకు రాక

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం బందారు వారి పల్లెకు సోమవారం రాష్ట్ర విద్యుత్ భూగర్భంలో శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేస్తున్నారని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథ్రెడ్డితెలిపారు. కోదండ రామాలయ మహా కుంభాభిషేకం ఉత్సవాలలో మంత్రి పాల్గొంటారని అందరూ విచ్చేయాలని కోరారు.

పూతలపట్టు ఆనగల్లు హేమాదిత్యకు షార్ట్ ఫిలిం అవార్డు

విశాలాంధ్ర - ఐరాల : ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్లో పూతలపట్టు మండల కేంద్రానికి చెందిన ఆనగల్లు హేమాఆదిత్య హైదరాబాద్ జూరియల్ స్టూడియోలో జరిగిన సమావేశంలో మొదటి బహుమతి అందుకున్నాడు. పూర్తి వివరాలు పూతలపట్టుకు చెందిన ఆనగల్లు మునిరత్నం కుమారుడు హేమా ఆదిత్య సైబర్ క్రైమ్ అంశాలపైలి అలర్ట్ లఘుచిత్రం నిర్వహించాడు. సైబర్ క్రైమ్ పై ఎంతోమంది లఘుచిత్రాలను నిర్మించాడు అయితే ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం వారు పరిశీలించి హేమా ఆదిత్య నిర్మించిన అలర్ట్ చిత్రానికి ప్రథమ బహుమతి సినీ హీరో అశ్విని బాబు చేతుల మీదుగా పదివేల రూపాయలు చెక్కును అందుకున్నాడు. నగదుతో పాటు మెమెంటో అందించారు. నేటి సమాజానికి ఉపయోగపడే అంశాలను మరికొన్ని లఘు చిత్రాలను హేమాదిత్య అందించాలని షార్ట్ ఫిలిం పెద్దలు ఆశీర్వదించారు. పూతలపట్టు మండలం నుండి షార్ట్ ఫిలిం ద్వారా మరిన్ని చిత్రాలు తీసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పూతలపట్టు ప్రజలు తెలిపారు. అలర్ట్ చిత్రానికి కెమెరామెన్ గా అఖిల్. ఎడిటర్. వంశి. తారాగణం. చందన అరవింద్ కుమార్. సంతోష్. శ్రీకాంత్. నిర్మాత. ఆనగల్లు మునిరత్నం వ్యవహరించారు.

ఏకగ్రీవం వార్డు సభ్యులు ఎన్నిక

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని కందూరు గ్రామ పంచాయతీ కి చెందిన 4 వ వార్డు సభ్యులు రామకుమార్ మృతి చెం దారు. రాష్ట్రంలో ఖాళీ గా ఉన్న ప్రజా ప్రతినిధులు ను భర్తీ చేసేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేశారు.ఈ క్రమంలో కందూరు ఉప ఎన్నికల్లో 4వ వార్డు సభ్యులు కు సి.మనోజ్ కుమార్ ఒక్కనామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మనోజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారని ప్రకటించారు.

22 నుండి 25వ తేదీ వరకు తిరుపతి జిల్లాలో మొబైల్ ఆధార్ క్యాంపులు : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నెల 22 నుండి 25 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆధార్ క్యాంపు నందు పొందగల సేవలు ఏవంటే.నూతనంగా ఆధార్ కార్డు నమోదు, 5 సం. మరియు 15 సంవత్సరాలు దాటిన బాల బాలికలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సేవలు పూర్తి ఉచితంగా పొందవచ్చును. ఆధార్ కార్డ్ ప్రింట్ కొరకు రూ. 30, ఇంటి చిరునామా మార్పు కొరకు రూ.50, ఇంటి చిరునామాతో పాటు బయోమెట్రిక్ అప్డేట్ కొరకు రూ.100 రుసుము చెల్లించాల్సి ఉంటుందని, మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2010 నుండి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకొని, తర్వాత ఒక్కసారి కూడా అప్డేట్ చేసుకోని వారు ఏదైనా రుజువు సమర్పించి తమ ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని, దీని కొరకు రూ.50 రుసుము చెల్లించవలెనని వారు తెలిపారు. నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని పౌరులు తమ ఆధార్ కార్డు చిరునా మాలో పాత జిల్లాల పేర్లను తిరుపతి జిల్లాగా మార్చుకొనుటకు ఆధార్ ప్రాధికార సంస్థ ద్వారా అవకాశం కల్పించబడిందని, మీ సమీపంలోని ఆధార్ క్యాంపు యొక్క వివరాల కోసం సమీప గ్రామ, వార్డు సచివాలయాన్ని లేదా మీ వాలంటీర్ ను సంప్రదించాలని, తిరుపతి జిల్లా నందు ఇప్పటివరకు గ్రామ, వార్డు సచివాలయం ద్వారా 2,52, 755 ఆధార్ సేవలను ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. కావున తిరుపతి జిల్లాలోని ప్రజలందరూ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

మోహిత్‌రెడ్డికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పలువురు అభినందనలు తెలియజే శారు. ఆదివారం తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్దకు మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ ఆధ్వర్యంలో మంగళం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తుడా ఛైర్మెన్ గా మోహిత్ రెడ్డి నియమితులైన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేయ డంతో పాటు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. టీటీడీ ఔట్ సోర్సి ంగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. అంతే కాకుండా రామచంద్రాపురం మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంగళం పార్టీ నాయకులు, రామచంద్రాపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలలో గరుడ పంచమి

- గరుడ వాహనంపై ఊరేగనున్న శ్రీ మలయప్ప

విశాలాంధ్ర - తిరుమల : గరుడ పంచమి పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 21 వ తేదీ సోమవారంనాడు గరుడ పంచమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ మలయప్పస్వామివారు తనకు ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ నెలలో స్వామివారు రెండో సారి గరుడ వాహనంపై దర్శనమివ్వనున్నారు. ప్రతి ఏడాదీ తిరుమలలో గరుడ పంచమిని ఘనంగా నిర్వహిస్తారు. నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా ఉండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా బలశాలిగా, మంచి వ్యక్తిత్వం గలవాడిగా ఉండేందుకు "గరుడపంచమి" పూజ చేస్తారని ప్రాశస్త్యం.

ఊరందూరులో రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయ ంతి వేడుకలు ఆదివారం శ్రీకాళహస్తి మండలంఊరందూరులోనిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జంగాలపల్లె అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో ఈ జయ ంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఆయ న సేవలను మననం చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశ యాలను కొన సాగించాలనివారుకోరుకున్నారు. ఈకార్యక్రమంలోసురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ కంపెనీ మోసానికి బలి ఐన మరో భాధితుడు

విశాలాంధ్ర- తిరుపతి: కే నరసింహులు 20/1/472,9, మారుతీ నగర్, కోర్లగుంట, తిరుపతి అర్బన్, తిరుపతి జిల్లా, ఏజెంటుగా50, లక్షలు డిపాజిట్ చేయించి నాడు సొంతంగా 25, లక్షలు డిపాజిట్ వేసాడు, కస్టమర్ల వత్తిడి పిల్లల చదువులు పీజు కట్టలేక పిల్లలు ఇంటర్ చదువు అర్ధవంతంగా ఆగిపోయింది, అనారోగ్యం వలన కుటుంభ పోషణ భారమై ఆర్థికంగా చిక్కి మనోవేదన తో మరణించాడు,గోపాల్ మరణ వార్త ఎంతో కలచి వేసింది,అగ్రిగోల్డ్ భాధిత మిత్రులు రామారావు ఈశ్వరయ్య ప్రభాకర్ జయచంద్ర ప్రామర్శించారు గోపాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేయడము జరిగింది,

విశ్వం స్కూల్స్ అధినేత డాక్టర్ యన్.విశ్వనాథరెడ్డికు అభినందన

విశాలాంధ్ర- తిరుపతి: జీవ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ, చెన్నై వారు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి కు గౌరవ పురస్కారం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విశ్వం విద్యా సంస్థల వారు చేస్తున్న కృషి, అంకిత భావం మరియు జాతీయ స్థాయి సైనిక్ స్కూల్స్ ,మిలిటరీ స్కూల్స్ మరియు నవోదయ వంటి పోటీ పరీక్షలకు గత 33 సంవత్స రాలుగా విద్యార్థులకు శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాం కులతో పాటు ఉత్తమ ఫలితలను సాధిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దు తున్న విధానాన్ని కొనియాడి ఘనంగా సన్మానించారు.

కోడి పందేలపై పోలీసుల దాడి - ఇద్దరు అరెస్టు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గొట్టిపూడి గిరిజనకాలనీ సమీపంలో శనివారం సాయంత్రం కోడిపందేలపై పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అదేవిధంగా రెండు పందెం కోళ్లు, రూ.2వేల నగదు వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. తొట్టంబేడు సీఐ విక్రమ్ కథనం వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లె, గొట్టిపూడి పరిసర ప్రాంతాల్లో కొంతకాలంగా కోడి పందేలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో పక్కా సమాచారంతో పోలీసులు గొట్టిపూడి గిరిజన కాలనీ వద్ద జరుగుతున్న కోడి పందేలపై దాడి చేశారు. పోలీసుల రాకను గుర్తించి కొందరు పరారీ అయ్యారు. ఇద్దరు మాత్రం పోలీసులకు చిక్కారు. వారి నుంచి రెండు పందెం కోళ్లు, రూ.2వేల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా కోడి పందెం నిర్వాకుడుగా అనుమానిస్తున్న సుధాకరనాయుడు అనే వ్యక్తితో పాటు మరి కొందరు పరారీ అయినట్లు పోలీసులు చెప్పారు. వీరిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా కోడి పందెం నిర్వాహకులను తప్పించడానికి కొందరు రాజకీయ నేతలు రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. పరారీ అయిన వారి పట్ల పోలీసులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

కలంకారీ కాణాచి శ్రీకాళహస్తి

వందలాది కుటుంబాలకు ఉపాధి

సాంప్రదాయ కళాభివృద్ధికి బియ్యపు మధు విశేష కృషి

విశాలాంధ్ర-తొట్టంబేడు : సద్యోముక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తికి కళల కాణాచిగా పేరుంది. పూర్వ కాలం నుంచి ఇక్కడ సాంప్రదాయ కళలకు ఎందరో మహానుభావులు వన్నె తెచ్చారు. నాటి నుంచి నేటి వరకు వారి వారసులు ఈ సాంప్రదాయ కళలను కొనసాగిస్తూ వస్తున్నారు. కాలగమనంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా సాంప్రదాయ కళలు మరుగున పడే ప్రమాదం ఏర్పడింది. ఇలాంటి తరుణంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సాంప్రదాయ కళలకు తిరిగి ప్రాణం పోసేందుకు నడుం బిగించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తికి ఖ్యాతి తెచ్చిన కలంకారీ, కొయ్యబొమ్మల తయారీ, చేనేత వస్త్ర రంగంపై ప్రత్యేక దృష్టి సారించారు. కళాకారులను ప్రోత్సహి స్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేయిస్తూ... శ్రీకాళహస్తి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు కృషి చేస్తున్నారు. బియ్యపు మధు పిలుపునందుకున్న ఆయన శిష్యగణం కలంకారీ పరిశ్రమలు పెట్టి వందలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు. మహిళలు కుటీర పరిశ్రమలు పెట్టుకునేం దుకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులుగా బియ్యపు మధుసూదనరెడ్డి గెలుపొందిన అనతికాలం లోనే కలంకారీపై ప్రత్యేక దృష్టి సారించారు. శ్రీకాళహస్తి ప్రాశ స్త్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేలా కలంకారీ, చేనేత వస్త్రాలు, కొయ్యబొమ్మలపై కళాఖండాలు వేయించి ముక్కంటి దర్శనార్థం విచ్చేసే ప్రముఖులకు వాటిని బహుకరిస్తూ... వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ముందుకు పోతున్నారు. ఈ నేపథ్యంలోనే కలంకారీ, చేనేత, కొయ్య బొమ్మల ఉత్పత్తులకు దేశీయంగానే కాకుండా విదేశాల నుంచి కూడా మంచి ఆఫర్లు వస్తుండడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆయా రంగంలో పనిచేస్తున్న కళాకారులకు చేతినిండా పని దొరుకుతోంది. ఎమ్మెల్యే చొరవతో 'హ్యాండీక్రాఫ్ట్ విలేజ్ ': బియ్యపు మధుసూదనరెడ్డి శాసనసభ్యులుగా ప్రమాణం చేసిన తరువాత శ్రీకాళహస్తి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ముందడుగు వేశారు. ఇందులో మొదటిది స్వర్ణముఖి నది సుందరీకరణ. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా కరకట్టకు ఇరువైపులా హ్యాండీక్రాఫ్ట్ షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి స్థానిక కళాకారులు ఉత్పత్తి చేసిన కళాఖండాలను అమ్ముకునే అవకాశం కల్పించారు. ప్రస్తుతం నది సుందరీకరణ పనులు మధ్య దశలో ఉన్నాయి. పనులు పూర్తయితే ముక్కంటి దర్శనార్థం విచ్చేసే భక్తులు కరకట్ట వెంబడి ఏర్పాటుచేసిన హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్ లో వారికి నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. తద్వారా స్థానిక కళాకారులకు మార్కెటింగ్, ఆదాయం రెండూ లభించనున్నాయి. అదేవిధంగా ప్రాచీన సంప్రదాయ కళలను కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బియ్యపు మధుసూదనరెడ్డి పలమనేరు తరలిపోతున్న 'హ్యాండ్ క్రాఫ్ట్ విలేజ్' ను ఏర్పేడులో ఏర్పాటు చేసేందుకు గట్టి ప్రయత్నమే చేసి విజయవంతమయ్యారు. ప్రస్తుతం హ్యాండీ క్రాఫ్ విలేజ్ నిర్మాణానికి స్థల సమీకరణ పనులు పూర్తికాగా స్టాల్స్ ఏర్పాట్లు ఇకపై జరగనున్నాయి. సాంప్రదాయ కళలను ప్ర ట్ చేయ డంలో భాగంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి శ్రీకాళహస్తికి విచ్చేసే ప్రముఖుల ముందుకు కలంకారీ, చేనేత వస్త్రాలు ధరించి, కొయ్య బొమ్మల ఉత్పత్తులతో వస్తుండటం గమనార్హం.

ఊరూరా ఎంఎస్ఆర్ కలంకారీ కార్మికులు: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే చొరవతో కలంకారీ కళకు ప్రాధాన్యత పెరుగుతుండడం... ఉత్పత్తులకు డిమాండు ఏర్పడుతుండడంతో చాలా మంది ఈ కళను ఉపాధిగా ఎంచుకుంటున్నారు. ఎంతో మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎమ్మెల్యే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచనలో కొందరు కార్యకర్తలు ఊరూరా ఎంఎస్ఆర్ కలంకారీ పేరిట షాపులు ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడైన షేక్ సలీం ఒకరు. సలీం శ్రీకాళహస్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో కలంకారీ షాపులు ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 500 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారు తయారు చేసే ఉత్పత్తులను తానే స్వయంగా కొనుగోలు చేసి బాసటగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎంఎస్ఆర్ కలంకారీ కళను పరిచయం చేసి యువతీ యువకులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

ప్రపంచ ఖ్యాతి కోసం కృషి: శ్రీకాళహస్తి క్షేత్రానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. పురాతన, ప్రాచీన కళలకు శ్రీకాళహస్తి పుట్టినిల్లు. ఆ కళలకు ప్రాణం పోయాలన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఆలోచన గొప్పది. అందుకు తగ్గట్టుగానే ఆయన సాంప్రదాయ కళలకు ప్రాధాన్యత తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. శ్రీకాళహస్తికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు నా వంతు కృషి చేస్తున్నా. ప్రస్తుతం శ్రీకాళహస్తి పట్టణంతో పాటు కొన్ని గ్రామాల్లో ఎంఎస్ఆర్ కలంకారీ వర్క్ జరుగుతోంది.

భవిష్యత్తులో గ్రామాలకు విస్తరిస్తా. - షేక్ సలీం, ఎంఎస్ఆర్ కలంకారీ నిర్వాహకుడు.

గడపగడపకు హర్షిత్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షి త్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని జడ్పిటిసి సభ్యులు వల్లేటి ఢిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి తెలిపారు గత నెల జూలై 3 వ తేదీ నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో స్థానిక శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం ప్రజా సేవలో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా తన కుటుంబం కష్టంగా భావించే ప్రజానాయకుని కార్యకర్తగా ప్రజా ప్రతినిధులుగా ఉండడం గర్వంగా ఉందన్నారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్ సిపి నాయ కులు, కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు విజయవంతం చేయా లని, అలాగే మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.

సమాజ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ సంక్షేమ మరియు అభివృద్ధి ఛైర్మన్ బీరక సురేంద్రబాబు సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు గ్రామం నందు దేవాంగ సామాజిక, చేనేత కార్మికులతో సమావేశమయ్యారు. కౌన్సిలర్ ఉమ్మిటి రమ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో ఛైర్మన్ మాట్లాడుతూ చేనేతల కోసం నేతన్న నేస్తం ప్రవేశ పెట్టడం, అర్హులైన వారికి అందించడం, చేనేతల కొఱకు 100 యూ నిట్ల విద్యుత్ సబ్సిడీ,తదితర విష యాల గురించి వివరించారు.పరిస్థితులపై స్థానికులతో మాట మంతి కలిపారు.చేనేత ద్వారా తయారు అవుతున్న చేనేత చీరలను పరిశీలించారు. చేనేత ఉప వృత్తి అయిన అచ్చు అతకడంతో పాటు,మగ్గం నేస్తున్న మాదన చంద్ర శేఖర్ నేత కార్మికునితో నాణ్యత ప్రమాణాల గురించి అడిగి తెలుసు కున్నారు.అందరూ ఐక్యతతో ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు పొందేదుకు కృషిచేద్దాం అన్నారు.మన్నారు పోలూరు కు చెందిన మాదన తిరుపాల్ పాప ఆరోగ్య విషయముపై ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లడం జరిగిందని,రాష్ట్ర దేవాంగ సంఘం ముందుకు వచ్చి,మూడు లక్షలకు పైగా ఆర్ధిక భరోసా కల్పించడం మన ఐక్యతకు నిదర్శనం అన్నారు.అందుకు అందరికీ కృషి చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపారు.ఆపత్కాల పరిస్థితులు ఎదురైనప్పుడు అందరూ ఐక్యత గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువత సంఘం వైపు ఆకర్షితులు కావాలి అని, అభివృద్ధికి బాటలు వేయాలి అని పిలుపునిచ్చారు.సూళ్లూరుపేట కు విచ్చేసిన ఛైర్మన్ ను కౌన్సిలర్ పముజుల విజయలక్ష్మి,కౌన్సిలర్ రమ్య భర్త మధు,దేవాంగ నాయకులు జానీ, తదితరులు ఘనంగా సత్కరించారు.శ్రీ చెంగాలమ్మ ఆలయ పాలక మండలి సభ్యురాలు మన్నెముద్దు పద్మజ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవీని దర్శించుకుని, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

సెప్టెంబర్ 8న జరిగే సిపిఐ సభను జయప్రదంచేయండి

- కె. రాధాకృష్ణ కార్మిక వర్గానికి తెలుపు

విశాలాంధ్ర - తిరుపతి : సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాత ముగి ంపు సందర్భంగా తిరుపతిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఏఐటయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. 11 గంటలకు ఏఐటీయూసీ ముఖ్య నేతల సమావేశం కేవై రాజా అధ్యక్షతన ఏఐటియుసి కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి విభజన చట్ట ప్రకారం రావాల్సినవిగాని, కేంద్ర ప్రభుత్వంపార్లమెం టులో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ బి.జె.పి. ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. వీటిని సాధించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాలేదని, ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం వల్ల ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రాలకు తరలివెళుతున్నాయన్నారు. కార్మికుల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుడు కేసులతో నిర్బంధిస్తున్నారని తెలియ చేసారు . టువంటి పరిస్థితిలో భారతదేశ ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని, లౌకిక వ్యవస్థను పరిరక్షించాలని, రాష్ట్రానికి విభజన హామీలు, ప్రత్యేక తరగతి హెూదా సాధన కోసం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం, ప్రాజెక్టుల సత్వర నిర్మాణం కోసం, సామాజిక న్యాయం కోసం సి.పి.ఐ. ఆధ్వర్యంలోఆగస్టు 16 నుండి సెప్టెంబరు 8 వరకు బస్సు జాతా నిర్వహిస్తున్నది. ఈ బస్సు జాతా ముగింపు సందర్భంగా సెప్టె ంబరు 8వ తేదీన తిరుపతిలో వేలాదిమందితో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు . ఈ ప్రదర్శన,బహిరంగ సభ జయ ప్రదం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి, సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీ యూసీ జిల్లా సహాయ కార్యదర్శి సర్దార్ శివకుమార్, మహేంద్ర, నరసింహులు, శ్రీనివాసులు,కేతారి బాలాజీ, ఎపి. బాల,వెంకటేష్, అల్లా బక్షి తదితరులు పాల్గొన్నారు.

రూ.1 కోటి నిధులతో పంచాయతీ వాణిజ్య సముదాయ భవనం

ప్రారంభించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లిలో రూ.1 కోటి నిధులతో నిర్మించిన పంచాయతీ వాణిజ్య సముదాయ భవనాన్ని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్సీపీ జెండాను ఎగురవేశారు. ఈ భవనంలో తాత్కాలికంగా పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మరో రూ.1 కోటి నిధుల అంచనాతో పై అంతస్తులో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పంచాయతీ అధికా రులు తెలిపారు. పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు వెల్లడిం చారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు జగనన్న సమావేశ మందిరం నిర్మాణాలతో పాటు రహదారులు, కాలువలు ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా ప్రతి ఇంటికి పూలు, పండ్ల మొక్కలతో పాటు ఇటీవల కొబ్బరి మొక్కలు అందజేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి పండుగల సమయంలో కానుకలు అందించడం ఆనవాయితీగా చేసుకు న్నారని కొనియాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. కరోనా సమయంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ప్రాణా లను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశా రని తెలిపారు. నిత్యావసరాలు, మందులు, మాస్కులు, కూరగాయలు, కోడి గుడ్లు వంటివి అందించి అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజా సేవకు అంకితమవుతానని మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సుభగిరి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలి యజేసి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బొల్లినేని సుభాషిణి సుభగిరి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వాసుదేవ నాయుడు, ఎంపీటీసీ హరిత, నాయకులు శంకర్, నరేష్, పవన్ కళ్యాణ్, శివశంకర్ రాయల్, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాలకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కేంద్రంలో నాపా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలం పాల ఉత్పత్తి ారుల కమిటీ సమావేశం జరిగిందిం ఈ సమావేశంలో పాల ఉత్పత్తిదారుల కమిటీ గొర్రెలు మేకల పెంపకం దారుల ఉమ్మడి చిత్తూరు జిల్లా డైరెక్టర్ ఏ,చిన్ని రాజ్ మాట్లాడుతూదేశంలో వ్యవసాయం తర్వాత పాల ఉత్పత్తి అతి పెద్ద వ్యవస్థని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మారుతున్న పరిస్థితులలో పాల ఉత్పత్తిదారులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని పశుగ్రాసం, దాన ఖర్చులు విపరీతంగా పెరిగాయని దానికి తగ్గట్టు ధరలు పెరగడం లేదని అందువల్ల పాల ఉత్పత్తిదారులు వ్యవస్థ క్రమంగా సంక్షోభం లోకి నెట్టబడుతుందని అందువల్ల ప్రభుత్వ పాల ఉత్పత్తి రంగం బలోపేతమయ్యే విధంగా గేదెలు ఆవులు కు వస్తున్న వ్యాధులను నివారించడానికి మందులు ఉచితంగా సరఫరా చేయాలని పశుగ్రాసం పశువులకు వేసే దాన సబ్సిడీ ధరలకు ప్రభుత్వమే సరఫరా చేయాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూపేద ఎస్ టీ, ఎస్సీ, బీసీ, లకు,ఇంటికొక గేద లేక ఆవులు ప్రభుత్వం ఉచితంగా కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలోమరదవాడ, సెదులు పాకం, మావిళ్ళపాడు ఇందిరా నగర్, వరదయ్యపాలెం రాచకండ్రిగ, సిద్ధమ అగ్రహారం, తదితర గ్రామాల నుండిపాల రైతులు తడ చెల్లయ్య, శ్రీను,చంద్రశేఖర్ సిద్దులయ్యశంకర్తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత వ్యాధులకు దూరం

విశాలాంధ్ర - తిరుపతి: పరిసరాల పరిశుభ్రత వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని ఎర్ర వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు లేనా కుమారి,డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. ఆదివారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం ఫ్రైడే ను పాటించాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు, పేడ దిబ్బలు ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా, టైఫాయిడ్, బోదకాలు ,చికెన్ గున్యా, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. అదేవిధంగా రాత్రిపూట వేపాకు వేసుకోవడంతో పాటు దోమతెరలు వాడాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఎక్కడైనా మురికి నీరు నిల్వ ఉన్నచోట వేస్ట్ ఆయిల్ చల్లడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భౌతికశాస్త్రంలో రెడ్డి బాబుకు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి పూజారి రెడ్డిబాబు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్షల నియంత్రణాధికారి మూడే దామ్ల నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య బి. దేవప్రసాదరాజు పర్యవేక్షణలో " స్పెక్ట్రోస్కోపిక్ అండ్ ఎక్సైటెడ్ స్టేట్ డైనమిక్స్ ఆఫ్ అయాన్స్ డౌట్ ఆల్కలి మెటల్స్ బేస్డ్ పాస్ఫేట్స్ గ్లాసెస్ ఫర్ విజిబుల్ డివైస్ డిస్ప్లే అప్లికేషన్స్ " అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. రెడ్డిబాబు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. రెడ్డిబాబుకు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

మీడియా మిత్రులకు నమస్కారం

సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని రేణిగుంటలో ఇంటి ఇంటికి కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడం కోసం సిపిఐ పార్టీ తలపెట్టిన బస్సు యాత్ర కు అపూర్వ స్వాగతం లభిస్తోందని ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి రేణిగుంట సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బి మోహన్ రెడ్డి లు అన్నారు.రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభకు మీరంతా హాజరు కావాలి అని సిపిఐ పార్టీ. ఏఐటీయూసీ కార్యకర్తలు ప్రజానీకానికి వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విపరీతమైన ధరలు పెరుగుతున్నాయని అనేక సమస్యలతో సతమతమ వుతున్నారని ఇంటి కరెంటు చార్జీలు భారీ ఎత్తున పెంపుదల గ్యాస్ ధరల పెరుగుదల నిత్యవసర సరుకుల పెరుగుదల ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడం కోసం ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడం కోసం సిపిఐ పార్టీ తలపెట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని ఈ భారీ బహిరంగ సభకు రేణిగుంట పంచాయతీ ప్రజానీకం మండల ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా గారు జాతీయ కార్యదర్శి నారాయణ గారు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మరియు అఖిలభారత నాయకులు రాష్ట్ర నాయకత్వం యొక్క బహిరంగ సభలో ప్రసంగించబోతున్నారని వాటన్నిటిని వినడం కోసం ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐటీయూసీ రేణిగుంట మండల అధ్యక్షుడు డి.అబ్దుల్ రజాక్. సీనియర్ నాయకులు మురళి. సెల్వ . గోవిందు రసూల్ తరుణ్ శ్రావణ తదితర నాయకులు పాల్గొన్నాపారు.

విశేషంగా ఆకట్టుకున్న అర్జున తపస్సు ఘట్టం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాభారత మహెూత్సవం 11 వ రోజు అయిన ఆదివారం అర్జున తపస్సు ఘట్టం విశేషం గా ఆకట్టుకొంది. పాతపేటలోని ద్రౌపతి సమేత ధర్మరాజ ఆలయంలో ఆల్ ఇండియా రేడియో అండ్ టీవీ ఆర్టిస్ట్ గాన కోకిల బిరుదాంకితరాలు భాగవతారిణి రెడ్డి కుమారి అర్జున తపస్సు ఘట్టాన్ని పగటి కథలో విపులంగా వివరించారు. అర్జున తపస్సు కార్యక్రమం ఉభయ దారులు పులివర్తి సుధారెడ్డితో సహా మరికొంత మంది ఉభయ దారులు ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో పట్టువస్త్రాలు సమర్పించారు. అర్జునుడి వేషధారణలో రాత్రి నాటకాలు ప్రదర్శించే బుర్రా చిన్నయ్య నాయుడుకి చెందిన శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి కళాకారుడు రాత్రి నాటకాలు ప్రదర్శించే ప్రదేశానికి చేరుకొని అప్పటికే అక్కడ స్థాపించబడిన పవిత్రమైన తపస్సు మానును అత్యంత భక్తి శ్రద్ధలతో ఆ తపస్సు సన్నివేశ సందర్భాన్ని వివరించడం జరిగింది. భక్తి పాటలతో చివర చేరుకొన్న అర్జున వేషదారు డైన కళాకారుడు పండ్లు పుష్పాలను వెదజల్లటంతో వాటిని దక్కించుకోవడానికి భక్తులు పోటీలు పడ్డారు. శ్రీ మహాభారత ఉత్సవ ఆలయ కమిటీ ఈ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండాఉత్సవాలకుహాజరైనప్రజలకుసకలసౌకర్యాలుకల్పిస్తూనిర్విఘ్నంగాకొనసాగిస్తున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గిద్దలూరి రమణయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గిద్దలూరు రమణయ్య రెండో వర్ధంతి సందర్భంగా వసతి గృహ విద్యార్థులకు పుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్, ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.